బీఆర్ఎస్ కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ


వెంకన్నను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నీలగిరి, మే15 : అనారోగ్యంతో బాధపడుతూ నల్లగొండలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందినం తగుళ్ల వెంకన్నను గురువారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శించారు. వెంకన్న ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వెంకన్నకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్, తిప్పర్తి మండల నాయకులు కందుల లక్ష్మయ్య, తగుళ్ల శ్రీను ఉన్నారు.

డీసీసీబీలో వడ్డీ తగ్గింపునకు చర్యలు

- చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, మే 15: జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పరిధిలో ఉన్న సహకార బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టి తీసుకునే వ్యవసాయ రుణాలతో పాటు ఇతర రుణాలపై వడ్డీ తగ్గింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాస్ బుక్‌లతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వడం వల్లే రూ.2,850.81కోట్ల వ్యాపారం చేసి రూ.42.31కోట్ల లాభం ఆర్జించినట్లు తెలిపారు. దాంతో పాటు ఈ ఏడాది ఎన్‌పీఏ శాతం 1.85 నుంచి 1.38వరకు తగ్గించినట్లు పేర్కొన్నారు. సహకార లక్ష్మి, సహకార అభివృద్ధి పథకాల పేరుతో మొత్తం రూ.100 కోట్ల డిపాజిట్లు సేకరించి రూ.758కోట్లకు పెంచినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో పంట రుణం శాతం రూ.లక్ష నుంచి రూ.1.50లక్షల వరకు పెంచినట్లు చెప్పారు. రైతులకు రూ.614కోట్ల పంట రుణాలతో పాటు మార్టిగేజ్, బంగారం, విద్యా, పౌల్ట్రీ, గొర్రెలు, డెయిరీ పథకాల ద్వారా రుణాలు ఇచ్చామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణానికి భూమి మార్టిగేజ్ చేసుకొని రూ.35లక్షల వరకు రుణం ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఏసీరెడ్డి దయాకర్ రెడ్డి, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చూడాలి

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

పెర్కకొండారం గ్రామంలో రైతు సాగు చేసిన మునగ తోటను పరిశీలిస్తున్న డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి

కట్టంగూర్, మే15 : నర్సరీలో పెంచుతున్న మొక్కలు ఎండవేడిమికి చనిపోకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని కురుమర్తి గ్రామ నర్సరీని ఆయన పరిశీలించారు. జూన్ చివరి వారంలోగా మొక్కలు రెండున్నర నుంచి మూడు ఫీట్ల వరకు ఎదిగేలా చూడాలన్నారు. జూన్‌లో వర్షాలు కురియగానే మొక్కలను నాటడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఎరసానిగూడెం, నారెగూడెం గ్రామాల నర్సరీలను పరిశీలించి నివేదికను అందించాలని ఎంపీఓను ఆదేశించారు. ఆయన వెంట క్లస్టర్ ఏపీడీ నర్సింహారావు, ఎంపీఓ చింతమల్ల చలపతి, ఏపీఓ కడెం రామ్మోహన్, ఏపీఎం సైదులు, కార్యదర్శులు జయసుధ, పెద్దయ్య, శేఖర్ ఉన్నారు.

సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

శాలిగౌరారం : ఉపాధిహామీ పథకంలో భాగంగా వంద శాతం సబ్సిడీపై పండ్ల తోటల సాగును రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని పెర్కకొండారం గ్రామంలో రైతు సాగు చేసిన మునగ తోటను , నర్సరీని పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్స్, నిమ్మ, కొబ్బరి, మామిడి వంటి తోటల పెంపకానికి సన్న, చిన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులు దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడీ నర్సింహారావు, టీవీ రమణ, ఏపీఓలు సుధాకర్, జంగమ్మ, రైతులు పాల్గొన్నారు.

పీజీ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి సన్మానం

సౌజన్యను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి

రామగిరి, మే 15: మహాత్మా గాంధీ యూనివర్సిటీ విడుదల చేసిన పీజీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో జువాలజీ విభాగంలో నల్లగొండలోని కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన సౌజన్య ఎమ్మెస్సీ జువాలజీ విభాగంలో 10గ్రేడ్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఎమ్మెస్సీ విభాగంలో 50 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా సౌజన్య 10 గ్రేడ్ సాధించగా మిగతా అందరు విద్యార్థులు 9 గ్రేడ్స్‌కు పైగా ఫలితాలు సాధించారని వెల్లడించారు. సౌజన్యను గురువారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జప్తివీరప్పగూడెంలో రైతులకు అవగాహన

మిర్యాలగూడ, మే 15: మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఓ సైదానాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రావాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి కేవీకే శాస్త్రవేత్తలు, ఉత్తమ రైతులు, వ్యవసాయాధికారులు పాల్గొని రైతులకు అన్ని విషయాలపై సలహాలు,సూచనలు అందిస్తారని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

SSC MEMO పోయింది

★తోట ఇందిరమ్మ D/O భిక్షమయ్య, R/O గుర్రంపోడు గ్రా.మం. నల్లగొండ జిల్లా. నా యొక్క ఒరిజినల్ SSC MEMO (రూల్ నం. 0406120) బస్సులో గుర్రంపోడు నుండి కొప్పోల్ ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర. 9701585494
NT-NLG

CHANGE OF NAME

I, A.ANURADHA D/o. Nagabhushanam (Old Name) R/o. H.No. 15-3/3, Sai V.T. Colony, Nakrekal (Vil) and (Mandal) Nalgonda (Dist). I have changed my name as MUNAGALA CHANDRAKALA W/o. Munagala Kotaiah (New Name) for all future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635
దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059
సూర్యాపేట: 9182777630
భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059
కోదాడ: 9182777630
హుజూర్‌నగర్: 9182777638

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కరువు

- కానరాని గుడారాలు, మెడికల్ కిట్లు
- ఇంటి నుంచే మంచినీటి బాటిళ్లు తెచ్చుకుంటున్న కూలీలు

కోల్‌ముంతలపహాడ్‌లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ఉపాధి పనులకు ఇంటి నుంచి నీళ్లు తెచ్చుకున్న బూడిద ఇద్దమ్మ

కొండమల్లేపల్లి, మే 15 : గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు వెళ్తున్న కూలీలు పని ప్రవేశంలో వసతులు కల్పించాలనే నిబంధనలు ఉన్నా అవేవీ పాటించడం లేదు. మండలంలో 26 గ్రామపంచాయతీల్లో 3400 మంది కూలీలు ఉపాధి హామీ పనులకు హాజరవుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ముగియడంతో ఉపాధి పనులకు వెళ్లే కూలీల సంఖ్య పెరిగింది. ఉదయం మూడు గంటలు పాటు పని చేస్తే ప్రభుత్వం రూ.307 కూలి చెల్లిస్తున్నది.

ఎండ వేడికి అల్లాడుతున్న కూలీలు

ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కూలీల కోసం టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలనే నిబంధన ఉంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో అవేవీ పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా కూలీలకు కనీసం తాగునీరు కూడా అందుబాటులో ఉంచడం లేదు. నీడ కోసం టెంట్లు వేయక పోవడంతో చెట్ల కింద సేదతీరుతున్నారు. మంచినీటిని కూడా ఇంటి నుంచి తెచ్చుకుంటున్నామని కూలీలు తెలిపారు. అయితే కొద్ది సేపటికే నీరు వేడెక్కి తాగలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ బారిన పడకుండా సౌకర్యాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

భరోసా ప్రకటనతో..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కోసం అర్హతగా భూమిలేని నిరుపేదలు సంవత్సరానికి కనీసం 20 పని దినాలు పూర్తి చేసి ఉండాలనే నిబంధన పెట్టడంతో నిరుపేదలు పెద్ద ఎత్తున ఉపాధి పనుల్లో పాల్గొంటున్నారు.

ఇంటి నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నాం

6 రోజు ఉదయం ఉపాధి కూలీకి వస్తున్నం. ఎండాకాలం కావడంతో పని చేసిన కొద్ది సేపటికే దాహం వేస్తున్నది. మేము పని చేసే దగ్గర మంచినీటి సౌకర్యం లేదు. అందుకే మేము రోజు ఇంటి నుంచే బాటిళ్లలో నీళ్లు తెచ్చుకుంటున్నం. ఈ నీళ్లు కూడ సరిపోతలేవు. దాంతో తాగునీళ్లకు ఇబ్బంది అవుతున్నది. నీడ కూడా లేకపోవడంతో చెట్ల కింద కూసుంటున్నం. కొద్ది మంది ఎండకు తట్టుకోలేక పానం బాగ లేక సోయి తప్పి పడిపోతున్నరు.

బూడిద ఇద్దమ్మ, కొండమల్లేపల్లి

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, మే 15: ఈ నెల 1 నుంచి 15 వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. నల్లగొండలోని బోయవాడ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి హాజరై శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో బాలభవన్ సూపరిండెంట్ పాలబిందెల బాలు, శిక్షకులు ఉపేంద్రాచారి, సహదేవ్, లలిత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థుల డిబార్

రామగిరి, మే 15: ఎంజీయూ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో గురువారం ఉదయం 4వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, మధ్యాహ్నం 5వ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం జరిగిన పరీక్షల్లో నల్లగొండలోని డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో, సూర్యాపేటలోని ఆర్‌కేఎల్‌కే కాలేజీలో పరీక్ష రాస్తున్న ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతుండగా పరీక్ష కేంద్రం స్క్వాడ్ డిబార్ చేశారు. పరీక్షలను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు సీఓఈ జి.ఉపేందర్‌రెడ్డి వెల్లడించారు.

లింగయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

వేములపల్లి, మే 15: ప్రజాకవి పొలిశెట్టి లింగయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం పొలిశెట్టి లింగయ్య 13వ వర్ధంతి సందర్భంగా మండలంలోని సల్కునూరు ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న ఆయన స్మారక స్థూపానికి ఎమ్మెల్సీ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చందంపేట తాసీల్దార్‌గా శ్రీధర్‌బాబు

చందంపేట, మే 15 : చందంపేట తాసీల్దార్‌గా డి.శ్రీధర్‌బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన శ్రీనివాస్ బదిలీ కావడంతో డీటీ గోవర్ధన్‌రెడ్డి ఇన్‌చార్జి తాసీల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అడ్డాకల్‌లో డీటీగా పని చేస్తున్న డి.శ్రీధర్‌బాబును పదోన్నతిపై చందంపేట తాసీల్దార్‌గా ప్రభుత్వం నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

పీఏపల్లి తాసీల్దార్‌గా జయశ్రీ

పెద్దఅడిశర్లపల్లి, మే 14 : పీఏపల్లి తాసీల్దార్‌గా జయశ్రీ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ శ్రీనివాస్ నల్లగొండకు బదిలీ కాగా హాలియాలో పని చేస్తున్న జయశ్రీ పీఏపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నల్లగొండ సిటీ, మే 15 : కనగల్ మండలంలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన అబ్బిడి నాగార్జునరెడ్డి (35) గురువారం చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. తాసీల్దార్ పద్మ తెలిపిన వివరాల ప్రకారం.. నాగార్జునరెడ్డి వ్యవసాయంతో పాటు గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం చేపల పట్టడానికి గ్రామశివారులోని కుంటవద్దకు వెళ్లాడు. నీటిలోకి కరెంట్ పంపించి చేపలు పడుతుండగా విద్యుదాఘాతంతో కుంటలోనే పడిపోయాడు. స్థానికులు గమనించి బయటికి తీయగా అప్పటికే మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు కూతురు,కుమారుడు ఉన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ఎస్పీ శరత్‌చంద్రపవార్

సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

హాలియా, మే 15 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములై గ్రామానికి మంచి పేరు తేవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మిషన్ పరివర్తన కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి జిల్లా పోలీస్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇచ్చి వారి ప్రవర్తనలో మార్పు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు పోలీసులకు సత్ సంబంధాల ద్వారానే నేరనియంత్రణ సాధ్యమైతుందన్నారు. గ్రామాల్లోకి వచ్చే అనుమానితుల సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ పోలీస్ అధికారికి అందించాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో మిర్యాలగూడం డీఎస్పీ రాజశేఖర్‌రాజు, హాలియా సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్ఐ సతీశ్‌రెడ్డి, వీపీఓ సరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

జూన్ 2న రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

- కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు

త్రిపురారం, మే 15: జూన్ 2న ప్రతి గ్రామంలోని రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తామని మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ పరిశోధనా స్థానాల్లో విడుదలై అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన విత్తనాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని 10,909 గ్రామాల్లో జూన్ 2న రైతులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా, మంచి విత్తనాన్ని వారికి అందించడం ద్వారా ఉత్పాదనను పెంచడం, సాగు ఖర్చు తగ్గించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గ్రామస్థాయిలో రైతు తాను పండించబోయే విత్తనాన్ని తానే స్వయంగా తయారు చేసుకునేవిధంగా వారికి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలో కేవీకే కంపసాగర్ పర్యవేక్షణలో అధిక దిగుబడినిచ్చే సన్నరకం కేఎన్ఎం-1638 వరి విత్తనాలు 4వేల బ్యాగులను వ్యవసాయాధికారుల సమక్షంలో రైతులకు అందిస్తామని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, మే 15 : నకిరేకల్ పట్టణంలో రూ. 70 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో సీసీరోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చొగోని రజితాశ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ అబ్దుల్ రషీద్, పీఆర్ డీఈ కొండయ్య, ఏఈ సంపత్, కౌన్సిలర్లు గాజుల సుకన్యాశ్రీనివాస్, మట్టిపల్లి కవితా వీరు, యాసారపు లక్ష్మీవెంకన్న, బానోతు వెంకన్న, కందాల భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టు తయారీపై దృష్టి సారించాలి

- డీపీఓ వెంకయ్య

మర్రిగూడ, మే 15 : చెత్త నుంచి వర్మీ కంపోస్టు ఎరువు తయారీపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని డీపీఓ వెంకయ్య సూచించారు. గురువారం మండలకేంద్రంలోని సెగ్రిగేషన్ షెడ్‌లో మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులకు వర్మీ కంపోస్టు ఎరువు తయారీపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని జోన్లుగా విభజించుకోవాలని, ప్రతి జోన్‌కు 100 ఇండ్లు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, వాటితో వర్మీ కంపోస్టు తయారు చేసి ఎగుమతి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో దేవరకొండ డీఎల్‌పీఓ శంకర్ నాయక్, ఎంపీడీఓ జీసీ మునయ్య, ఎంపీఓలు రవికుమార్, ఝాన్సీ పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు చర్యలు తీసుకోవాలి : సీపీఐ

సమావేశంలో మాట్లాడుతున్న మల్లేపల్లి అదిరెడ్డి

నల్లగొండ సిటీ, మే 15 :దేశంలో శాంతికి భంగం కల్గిస్తున్న పాకిస్థాన్ ఉగ్ర మూకలను అణిచి వేయాలని సీపీఐ సీనియర్ నాయకుడు మల్లేపల్లి అదిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కనగల్ మండల మహాసభ గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో శాంతి భద్రతలను కాపాడడంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే కశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిచేశాయని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడి దారులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రవణ్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి వీరస్వామి, సత్యనారాయణ, పాండరి, సోమయ్య పాల్గొన్నారు.

దళితులపై దాడిచేసిన వారిని శిక్షించాలి : కేవీపీఎస్

మిర్యాలగూడటౌన్, మే15: నిర్మల్ జిల్లా ముథోల్‌లో బుద్ధపౌర్ణిమ రోజున బుద్ధుడి విగ్రహాన్ని తొలగొంచడంతో పాటు దళితులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు రెముడాల పరశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక బీజేపీ ఎమ్మెల్యే అండదండలతో కొందరు దళిత మహిళలపై దౌర్జన్యానికి పాల్పడ్డారని, కర్రలు, రాళ్లతో కొట్టడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. కానీ పోలీసులు మాత్రం గాయాలపాలైన వారిపైనే అక్రమ కేసులు పెట్టి రిమాండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించాలన్నారు.


లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించాలి

- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, మే 15: మిర్యాలగూడ పట్టణంలో నిర్మిస్తున్న విజ్ఞాన కేంద్రం భవనంలో నిరుద్యోగులకు, మహిళలకు, రైతులకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగామ్‌లు నిర్వహించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో విజ్ఞాన కేంద్రం భవనానికి రూ.30 లక్షలను మంజూరు చేస్తూ ప్రొసీడింగ్స్ కాపీని మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులకు అందచేశారు. విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిధులు మంజూరు చేసిన మండలి చైర్మన్‌కు రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు కంచర్ల అనంతరెడ్డి, అధ్యక్షుడు అనుముల మధుసూదన్‌రెడ్డి, నాయకులు నూకల హనుమంతరెడ్డి, పాప చెన్నారెడ్డి, మన్యం బుచ్చిరెడ్డి, నామిరెడ్డి నరసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎర్రమాద వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నీలగిరి : వివిధ అనారోగ్య కారణాలతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న 37 మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన 14.66 లక్షల చెక్కులను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గురువారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- భువనగిరి ఎంపీ చామల, ఎమ్మెల్యే వీరేశం

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, మే 15 : అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని వట్టిమర్తి పలువురికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద వట్టిమర్తిని ఎంపిక చేసి గ్రామంలో అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వెల్మినేడు గ్రామంలో వెల్మినేడు –హైదరాబాద్ నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సును వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నర్రా వినోదామోహన్‌రెడ్డి, ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి, తాసీల్దార్ కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, వెల్మినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏన